ప్రజాశక్తి

శనివారం 7 జూన్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

కమిషనర్‌ను నియమించండి

- జివిఎంసి కౌన్సిల్ తీర్మానం
- పలు అంశాలపై సుదీర్ఘ చర్చ
- ప్రధాన అజెండాలో 24, టేబుల్ అజెండాలో 4 అంశాలు ఆమోదం
- జోన్ల పరిధుల మార్పును తీవ్రంగా వ్యతిరేకించిన సభ్యులు
- పూర్తి స్థాయిలో సమావేశానికి అందుబాటులో లేని ఇన్‌ఛార్జి కమిషనర్

ప్రజాశక్తి - ఎంవిపి. కాలనీ

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో కమిషనర్ నియామకాన్ని వెంటనే చేపట్టాలంటూ కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేశారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకూ సాగిన జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘ చర్చ నడిచింది. కౌన్సిల్ సమావేశం ప్రారంభమైన వెంటనే మేయర్ పీలా శ్రీనివాసరావు ఇటీవల పెహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన యాత్రికులకు, సైనికులకు, విశాఖ వాసి అయిన చంద్రమౌళి, రాష్ట్రానికి చెందిన సైనికుడు మురళీ నాయక్‌కు నివాళి అర్పిస్తూ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం మిగతా 2లో..

మాట్లాడుతున్న మేయర్ పీలా

కమిషనర్‌ను నియమించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసిపి కార్పొరేటర్లు

బ్రాండిక్స్ బస్సు బోల్తా

వార్త 5లో..

ఉక్కు రక్షణకు 14న రక్తదానం

వార్త 4లో..

ప్రశాంతంగా డిఎస్‌సి పరీక్ష ప్రారంభం

88.39 శాతం మంది హాజరు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్, ఆరిలోవ, ఆనందపురం

ఉపాధ్యాయ నియామక పరీక్ష (మెగా డిఎస్‌సి) - 2025 శుక్రవారం విశాఖలో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైంది. జిల్లాలో ఉదయం 7 కేంద్రాల్లోనూ, మధ్యాహ్నం 4 కేంద్రాల్లోనూ జరిగిన పరీక్షకు 2,447 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 2,163 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 88.39 హాజరు శాతం నమోదైంది. డిఇఒ ఎన్.ప్రేమ్ కుమార్ ఒక పరీక్షా కేంద్రాన్ని, ఫ్లైయింగ్ స్క్వాడ్ మూడు కేంద్రాలను సందర్శించారు. 90 నిమిషాల ముందు నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఈ నెల 30వ తేదీ వరకు పరీక్షలు కొనసాగుతాయని సంబంధిత అధికారులు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

ఆనందపురం మండలం లోని శొంఠ్యాం ఎన్ఎస్ఆర్ఐటి కాలేజీలో నిర్వహించిన పరీక్షకు ఉదయం 200 మంది హాజరుకావాల్సి ఉండగా 171 మంది, మధ్యాహ్నం 200 మందికిగాను 184 మంది హాజరయ్యారు.

పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు

సంచలనం ప్రభంజనం ప్రతిష్ఠాత్మకం

శ్రీ కృష్ణా జూనియర్ కళాశాల Ested:2005 Code: 02214

బొగ్గురోడ్, చిట్టివలస, తగరపువలస,

2025 ఇంటర్మీడియట్ ద్వితీయ సం॥లో 974/1000 963/1000 961/1000 958/1000

2025 ఇంటర్మీడియట్ మొదట సం॥లో 461/470 459/470 458/470 453/500 452/470

శ్రీ కృష్ణా డిగ్రీ కళాశాల Code: 18650

B.Sc Chemistry Honours మొదటి సెమిస్టర్ ఆంధ్రా యూనివర్సిటీ ఫలితాల్లో భీమిలి నియోజకవర్గ పరిధిలో 1వ, 2వ, 3వ స్థానాలు సాధించిన ఏకైక విద్యాసంస్థ.

B.Sc Chemistry Honours ఐదవ సెమిస్టర్ ఆంధ్రా యూనివర్సిటీ ఫలితాల్లో 1వ,2వ,3వ స్థానాలు సాధించిన ఏకైక విద్యాసంస్థ.

9.05 / 10 8.85 / 10 8.60 / 10 9.87 / 10 9.70 / 10 9.70 / 10

B.NARASINGA RAO

M A., M A.(lit)., M.sc. (psy)., M.Ed. M.Phil

Correspondent, Cell : 9494330891

విద్యార్థి స్థాయి ఏదైనా - విశిష్ట ఫలితమే ధ్యేయంగా పని చేస్తున్న విద్యాసంస్థ

ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవ శుభాకాంక్షలు

7 June World Food Safety Day

"పౌష్టికాహారం తినండి ఆరోగ్యంగా ఉండండి"

ఉడిపి హోటల్

సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా, నర్సీపట్నం

ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవ శుభాకాంక్షలు

"ఆహారం బాగుంటే ఆరోగ్యం బాగుంటుంది. ఆరోగ్యమే మహాభాగ్యం"

7 June World Food Safety Day

ప్రో॥ రఘు సెల్: 8501818118

రఘు బిర్యాని పాయింట్

కృష్ణా బజారు, నర్సీపట్నం.

WHERE EVERY CHILD LEARN TO "DREAM - BELIEVE-ACHIEVE"

SREE MUDRA SCHOOL 2025 LEGACY OF LEARNING

SREE MUDRA SCHOOL

(NURSERY TO VII CLASS)

2025-26 ADMISSION ARE IN PROGRESS

Near Sai Baba Temple, Boni Road, Anandapuram Village, VSP

Contatct No. 8522917114 8499912657

sreemudraschool@gmail.com

KUPPA LAHARI B.Tech CHAIRMAN, SREE MUDRA SCHOOL

KAKARA SURESH KUMAR DIRECTOR, SREE MUDRA SCHOOL

PALLI VEERA SWAMI B.Tech DIRECTOR, SREE MUDRA SCHOOL

RAVINDRA BHARATHI Global School

RAVINDRA BHARATHI Global School Visakhapatnam

CBSE Grade X Results 2025

Congratulations!

489/500 B. MEGHA VARSHINI

480/500 K. UJWAL SAI

476/500 K. TEJASWINI

475/500 V. SHANMUKHA SAI

473/500 P. SRI HARSHITH

470/500 S. LASYA SRI DEVI

470/500 K. SINGH RAJ

2025 -26 ADMISSIONS ARE IN PROGRESS

Vellanki, Anandapuram, Visakhapatnam.

Cell : 7995023088, 9182323078, 7995023090, 8096699573

కమిషనర్‌ను నియమించండి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభమైన కౌన్సిల్ సమావేశంలో సభ్యులంతా జివిఎంసి కమిషనర్‌ను నియమించాలని కోరారు. ఈ నెలలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి పర్యటనలు ఉండటంతో జిల్లా కలెక్టర్‌పై అధిక ఒత్తిడి పడిందని, జివిఎంసి కార్యకలాపాలను ఆయన సమర్ధవంతంగా నిర్వహించడంలో జాప్యం జరుగుతోందని సభ్యులు కౌన్సిల్‌కు వివరించారు. దీనిపై స్పందించిన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని, వెంటనే కమిషనర్‌ను నియమించే విధంగా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన జీరో అవర్‌లో పలువురు సభ్యులు తమతమ ప్రాంతాల సమస్యలను సుదీర్ఘంగా మూడు గంటల పాటు కౌన్సిల్‌లో వివరించారు.

28 అంశాలు ఆమోదం, 5 అంశాలు వాయిదా

కౌన్సిల్ సమావేశంలో ప్రధాన అజెండాలోని 27 అంశాలకుగాను 1, 10, 14 అంశాలను వాయిదా వేయగా, అనుబంధ అజెండాలోని ఆరు అంశాలకుగాను 1, 6 అంశాలను వాయిదా వేశారు. ఈ క్రమంలో మొత్తం 33 అంశాలకుగాను 28 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది 5 అంశాలను వాయిదా వేసింది.

చర్చించిన అంశాలివే..

మధ్యాహ్న భోజనం అనంతరం ప్రారంభమైన అజెండాలోని పలు అంశాలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. అందులో ప్రధానంగా జివిఎంసిలో స్వచ్ఛంద ఉద్యోగ విరమణలు, ఇంజినీరింగ్ పనులు, పెదవాల్తేరు చేపల మార్కెట్ పునరుద్ధరణ, థీమ్ పార్కుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కొనసాగింపు, బల్క్ వాటర్ సప్లయ్, స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టనున్న తృప్తి క్యాంటీన్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఆమోదించారు.

వాయిదా పడ్డ అంశాలు ఇవే

సుదీర్ఘ చర్చ అనంతరం జివిఎంసి నుండి గత ఏడాది స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన డి.వెంకటరావుపై ఆరోపణలు ఉన్నప్పటికీ ఆయనకు ఉద్యోగ విరమణ అనంతరం ఇవ్వాల్సిన బకాయిలన్నింటినీ జివిఎంసి అధికారులు చెల్లించడంపై కౌన్సిల్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఈ అంశాన్ని వచ్చే కౌన్సిల్ సమావేశానికి వాయిదా వేశారు.

అదేవిధంగా 87వ వార్డులోని ఎంవివి అండ్ ఎంకె పార్క్ బహుళ అంతస్తుల సముదాయానికి నీటి సరఫరా కోసం పెట్టిన అంశంపై ఆ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ నిర్మాణ బిల్డర్, మాజీ ఎంపి ఎంవివి సత్యనారాయణ నాళాకు కట్టాల్సిన రూ.7 కోట్లు బకాయి ఉండటంతో పాటు ఆ నిర్మాణానికి ఆ ప్రాంతంలోని శ్మశానాన్ని కబ్జా చేశారని తెలిపారు. కావున ఈ అంశాన్ని వాయిదా వేయాలని, దీనిపై విచారణ జరిపి వచ్చే సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని సూచించడంతో ఆ అంశం వాయిదా పడింది. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన 15 మెగావాట్ల ఫ్లోటింగ్ ల్యాండ్ బేసిక్ సోలార్ ప్లాంట్ అభివృద్ధిని జివిఎస్‌సిసిఎల్ సంస్థకు పిపిపి విధానం ద్వారా ఇవ్వాలని పెట్టిన అంశంపై సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ద్వారా ప్రతిపాదించిన అంశమని, స్మార్ట్ సిటీ కాలవ్యవధి 2025 మార్చి 31తో ముగిసిపోయినప్పటికీ అధికారులు దీన్ని చేర్చారని, స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల పనులపై జివిఎంసికి ఎటువంటి పర్యవేక్షణా అధికారాలు లేవని, కావున దీనిని తిరస్కరించాలని సభ్యులు కోరడంతో దీనిపై పూర్తి నివేదిక ఇవ్వాలని మేయర్ ఆదేశిస్తూ వచ్చే కౌన్సిల్ సమావేశంలో చేర్చాలని సూచించారు.

ఇక టేబుల్ అజెండాలోని ప్రధాన అంశాలైన జోన్ పరిధుల మార్పును సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నూతన జోన్ల ఏర్పాటు వల్ల కొన్ని వార్డులు జోన్ కార్యాలయాలకు సుమారు 15 నుంచి 30 కిలోమీటర్ల దూరం ఏర్పడుతుందని, తద్వారా వారి సమస్యలు విన్నవించుకోవడానికి జోనల్ కార్యాలయాలు అందుబాటులో ఉండవని పలువురు కార్పొరేటర్లు కౌన్సిల్‌కు వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఇన్‌ఛార్జి కమిషనర్ ఎంఎన్.హరేందిర ప్రసాద్ వివరణ ఇచ్చినప్పటికీ కౌన్సిల్ సభ్యులు ఆమోదించలేదు. చివరగా 22వ వార్డు, 78వ వార్డు కార్పొరేటర్లు ఇటీవల మేయర్‌కు వినతిపత్రం ఇచ్చి టేబుల్ అజెండాలో చేర్చిన పలు అంశాలపై చర్చ జరపడానికి సుదీర్ఘ సమయం అవసరమైనందున, సమయాభావం వల్ల ఈ అంశాన్ని వచ్చే సమావేశానికి వాయిదా వేయాలని సదరు కార్పొరేటర్లు సూచించడంతో ఈ అంశాన్ని మేయర్ వాయిదా వేశారు.

ఆలస్యంగా మొదలైన కౌన్సిల్

జివిఎంసి ఇన్‌ఛార్జి కమిషనర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఉదయం 11 గంటలకు కౌన్సిల్ ప్రారంభమైనప్పటికీ 12 గంటల వరకు రాకపోవడంతో మేయర్ సంతాప తీర్మానం అనంతరం సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. అదేవిధంగా భోజన అనంతరం కౌన్సిల్ ప్రారంభమైనప్పటికీ సాయంత్రం ఐదు గంటల వరకూ ఇన్‌ఛార్జి కమిషనర్ సభకు రాలేదు. సభ్యుల అనుమతితో మేయర్ సభను కొనసాగించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ కౌన్సిల్‌కు వచ్చే సమయానికి మేయర్ 14 అంశాలపై చర్చను పూర్తి చేశారు. సమయాభావం వల్ల, పని ఒత్తిడి వల్ల ఇన్‌ఛార్జి కమిషనర్ కౌన్సిల్ సమావేశానికి పూర్తిస్థాయిలో అందుబాటులో లేకుండా పోయారు.

ఉక్కు కాంట్రాక్టు కార్మికుల తొలగింపులు ఆపాలి

- సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు

స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులను ఉక్కు యాజమాన్యం అన్యాయంగా తొలగిస్తోందని సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. ప్లాంట్ ప్రగతిలో కీలకమైన కాంట్రాక్టు కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. తొలగించిన వారందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఉక్కు అంశంపై కౌన్సిల్‌లో చర్చ జరగాల్సి ఉందన్నారు.

మాట్లాడుతున్న గంగారావు

బడులు తెరిచే నాటికి కిట్లు అందేనా ?

జిల్లాకు చేరని యూనిఫాం, బ్యాగులు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి : ఈ నెల 12 నుంచి బడులు పున:ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ బడులు తెరిచేనాటికి పేద పిల్లలకు యూనిఫాం, బ్యాగ్, షూ, బెల్టు అందజేసే పరిస్థితి కనిపించడం లేదు. పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరినా మిగిలిన సామగ్రి రాలేదు. యూనిఫాం క్లాత్ ఇప్పటి వరకూ ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో సరఫరా చేసి కుట్టించుకొనే నాటికి ఆగస్టు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. విద్యార్థికి ఇచ్చే మూడు జతల యూనిఫాం క్లాత్‌కు కుట్టుకూలీ ప్రభుత్వం ఎంత ఇవ్వనుందనే స్పష్టతలేదు. జిల్లాకు ప్రతిపాదనల ప్రకారం 5.13 లక్షల పాఠ్యపుస్తకాలు, 6.9 లక్షల నోట్ పుస్తకాలు, 9,784 ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు, 60,901 బెల్టులు విద్యార్థులకు వచ్చాయి. యూనిఫాం, బ్యాగులు, షూలు ఇంతవరకు ఏ ఒక్కటీ చేరలేదు. టెండర్లు పూర్తవడంతో పిల్లలకు సకాలంలో వాటిని అందిస్తామని అసెంబ్లీ సమావేశాల్లో విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రకటించారు. జిల్లాకు 96,807 బ్యాగులు, 96,642 షూలు, 96,807 మంది విద్యార్థులకు యూనిఫాం క్లాత్ ఇంకా రావాల్సివుంది. ఒక్కో విద్యార్థికి మూడు జతలు యూనిఫాం క్లాత్ ప్రభుత్వం అందజేయాల్సి వుండగా, ఇంతవరకు మీటరు క్లాత్ కూడా జిల్లాకు చేరలేదు. పాఠశాలల పునరుద్ధరణ రోజు నుంచి విద్యార్థులందరికీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బెల్టులు, డిక్షనరీలు మాత్రమే జిల్లాకు చేరాయి. మిగిలినవి చేరలేదు. జిల్లాకు చేరిన పాఠ్య, నోట్ పుస్తకాలు, బెల్టులు మండల కేంద్రానికి విద్యాశాఖ పంపిస్తోంది. యూనిఫాం క్లాత్ రంగు, బ్యాగు మార్పుడంతో కొంత ఆలస్యం జరిగిందని, త్వరలో అవి కూడా వస్తాయని విద్యాశాఖాధికారులు చెబుతున్నారు.

20న తపాలా అదాలత్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం పోస్టల్ రీజియన్ పరిధిలోని వినియోగదారుల వ్యక్తిగత సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 20న 118 వ తపాలా అదాలత్ నిర్వహిస్తామని విశాఖపట్నం రీజియన్ అసిస్టెంట్ డైరెక్టర్ కెవిడి సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు విశాఖపట్నం ఎంవిపి కాలనీలో పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయంలో అదాలత్ జరుగుతుందని తెలిపారు. తపాలా సర్వీసులకు సంబంధించి ప్రత్యేక, వ్యక్తిగత ఫిర్యాదులను మాత్రమే ఈ అదాలత్‌లో చర్చిస్తామని తెలిపారు. శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధిలోని తపాలా వినియోగదారులు ఈ అదాలత్‌కు హాజరు కావచ్చునని తెలిపారు. అదాలత్‌కు హాజరయ్యేవారు తమ సమస్యలను ఈ నెల 16 లోగా 118వ తపాలా అదాలత్ అన్న శీర్షికతో, విశాఖపట్నం ఎంవిపి కాలనీలోని తమ కార్యాలయానికి దరఖాస్తు పంపించాలని ఆయన సూచించారు. గడువు దాటిన తరువాత వచ్చే దరఖాస్తులు స్వీకరించమని ఆయన స్పష్టం చేశారు.

ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 5-15 ఏళ్ల వయసు గల బాలల ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరిగా చేసేందుకు జూన్ రెండో వారం, నాలుగో వారంలో స్కూల్స్, కాలేజీలు, సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు, జూన్ 24 నుంచి 27వరకు ఈ క్యాంపులను నిర్వహించాలన్నారు.

DOCUMENTS LOST

I, CHINNA GOVINDA RAJU, S/o. Chinna Kanniyappan, Resident of D.No. 36-45-22, Ashok Nagar, Kancharapalem, Visakhapatnam. AP-530008. I have Lost My Original Land **Document No. 2820/2021**, SRO Pendurthi which was kept at shop main road, Kancharpalem. If anyone found the same, I request to please return the documents.

Cell : 90326 36928

IN THE HONOURABLE COURT OF II ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
I.A. 1104/2024 in O.S. 404/2024

Between:
Dandla Suneetha Reddy
... Plaintiff
And:
Gondu Janardhan Rao and others
... Defendants
To:
Defendant - 5:
Chinthapalli Butchi Reddy,
S/o (late) Satyanarayana Reddy,
aged 62 years,
R/a D.No. 7-1-54/2,
ChinaWaltair, L.B. Colony,
Visakhapatnam.

NOTICE

Please take notice that the above named plaintiff filed a suit against you in OS 404/2024 and the matter stands posted to **03.07.2025.** On that day you have to attend personally or through an advocate before the Honorable court at **10:30 AM** failing which the matter will be decided exparte in your absence.

P.V.S.A. RAVINDRA NATH
Advocate,
Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT GAJUWAKA
O. S. 21/2023

Between:
Canara Bank, Green City Branch, Visakhapatnam . . . PLAINTIFF
And:
M/s. Sravane Garments, and another . . . DEFENDANTS

TO,
DEFENDANT -1:
M/s. Sravane Garments, Represented by its properietress Smt. Gundelli Sravani, E-Block, Plot No.8 Apparel Export Park, Auto Nagar, Green City, Visakhapatnam-530046,
DEFENDANT 2:
Smt. Gundelli Sravani, Hindu, D.No.30-82-1/39, Tirumala Nagar, Gajuwaka, Road No.4, Duvvada, Visakhapatnam-530046,

NOTICE

Take notice that, the above named Plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of the Civil Procedure Code for Suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **01-07-2025 at 10.30 A M.** Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

G V S PURUSHOTHAMA RAO
ADVOCATE, FLAT NO. 203, GANNI RESIDENCY ABIDNAGAR, VISAKHAPATNAM-16

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్- 1 - విజయవాడ
అప్పీలు.నెంబర్: 620 /2024

ఈ దిగువ వారి మధ్య:
శ్రీ కర్రి సత్యనారాయణ మూర్తి...వాది / ఫిర్యాదుదారు
మరియు
మెస్సర్స్ స్వర్ణ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ తరపున ప్రాతినిధ్యం మేనేజింగ్ పార్టనర్ మరియు 3 ఇతరులు
..... ప్రతివాదులు /ప్రత్యర్థి వర్గం నుండి 4 వరకు
ప్రతివాది నెం.1 నుండి 4 వారికి నోటీసు :
1. మెస్సర్స్ స్వర్ణ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ తలాటం సత్య రామ కృష్ణ కిరణ్ తండ్రి వీర రాఘవ రావు, హిందూ, వయస్సు సుమారు 31 సంవత్సరాలు, నివాసం: డోర్ నెం: 50-121-24, ఫ్లాట్ నెం: 405 బి-బ్లాక్, శ్రీ సత్య సూర్య రెసిడెన్సీ, B.S. లేఅవుట్, విశాఖపట్నం - 530013
2. చేకూరి నారాయణ రాజు S/o లేట్ కన్నా రాజు హిందూ వయసు 53, నివాసం:డోర్ నెం: 9-1-142, రైల్వేస్టేషన్ దగ్గర, భీమునిగుమ్మం వీధి, అనకాపల్లి, విశాఖపట్నం -531001.
3. శ్రీమతి చేకూరి సుధా దేవి W/o నారాయణ రాజు హిందూ వయస్సు 51 సంవత్సరాలు, నివాసం : డోర్ నెం: 9-1-142, రైల్వే స్టేషన్ దగ్గర , భీమునిగుమ్మం వీధి , అనకాపల్లి , విశాఖపట్నం -531001.
4. శ్రీ చేకూరి త్రినాధ్ రవితేజ వర్మ S/o నారాయణ రాజు హిందూ వయస్సు 25, నివాసం నివాసం : డోర్ నెం: 9-1-142, రైల్వే స్టేషన్ దగ్గర, భీముని గుమ్మం వీధి, అనకాపల్లి, విశాఖపట్నం -531001.

పైన పేర్కొన్న కేసు, గౌరవనీయ జిల్లా వినియోగ దారుల వివాదాల పరిష్కారాల కమిషన్ -II, విశాఖ పట్నం వారు CC.No. 52/2019 లో 31-05-2024 న వెలువరించిన తీర్పును సవాలు చేస్తూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమిషన్ -I, విజయవాడ వారి వద్ద నా క్లయింట్ శ్రీ కర్రి సత్యనారాయణ మూర్తి దాఖలు చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్-I, వారు మీకు పత్రికా ప్రకటన ద్వారా నోటీసు అందజేయవలసిందిగా ఫిర్యాదుదారు నికి ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. సదరు కేసును వాయిదా 30-06-2025 వ తేదీకి ఉన్నది, కావున మీరు ప్రత్యక్షంగా గాని లాయర్ ద్వారా గాని హాజరు కావలసిఉంది. లేనిపక్షంలో మీ పరోక్షమున నిర్ణయం తీసుకోబడును.

(14-05-2025 వ తేదీ, రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ -I, విజయవాడ వారి ఆదేశాల ప్రకారం)

స్థలం : విజయవాడ
తేదీ :
వి. హేమంత్ కుమార్
అడ్వకేట్ విజయవాడ.

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్- 1 - విజయవాడ
అప్పీలు.నెంబర్: 621 /2024

ఈ దిగువ వారి మధ్య:
శ్రీమతి వడ్లమాని లలితాంబ ...వాది / ఫిర్యాదుదారు
మరియు
మెస్సర్స్ స్వర్ణ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ తరపున ప్రాతినిధ్యం మేనేజింగ్ పార్టనర్ మరియు 3 ఇతరులు
.... ప్రతివాదులు /ప్రత్యర్థి వర్గం నుండి 4 వరకు
ప్రతివాది నెం.1 నుండి 4 వారికి నోటీసు :
1. మెస్సర్స్ స్వర్ణ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ తలాటం సత్య రామ కృష్ణ కిరణ్ తండ్రి వీర రాఘవ రావు, హిందూ, వయస్సు సుమారు 31 సంవత్సరాలు, నివాసం: డోర్ నెం: 50-121-24, ఫ్లాట్ నెం: 405 బి-బ్లాక్, శ్రీ సత్య సూర్య రెసిడెన్సీ, B.S. లేఅవుట్, విశాఖపట్నం - 530013
2. చేకూరి నారాయణ రాజు S/o లేట్ కన్నా రాజు హిందూ వయసు 53, నివాసం:డోర్ నెం: 9-1-142, రైల్వే స్టేషన్ దగ్గర, భీమునిగుమ్మం వీధి, అనకాపల్లి, విశాఖపట్నం -531001.
3. శ్రీమతి చేకూరి సుధా దేవి W/o నారాయణ రాజు హిందూ వయస్సు 51 సంవత్సరాలు, నివాసం : డోర్ నెం: 9-1-142, రైల్వే స్టేషన్ దగ్గర , భీమునిగుమ్మం వీధి, అనకాపల్లి , విశాఖపట్నం -531001.
4. శ్రీ చేకూరి త్రినాధ్ రవితేజ వర్మ S/o నారాయణ రాజు హిందూ వయస్సు 25, నివాసం నివాసం : డోర్ నెం: 9-1-142, రైల్వే స్టేషన్ దగ్గర, భీముని గుమ్మం వీధి , అనకాపల్లి , విశాఖపట్నం-531001.

పైన పేర్కొన్న కేసు, గౌరవనీయ జిల్లా వినియోగ దారుల వివాదాల పరిష్కారాల కమిషన్-I, విశాఖపట్నం వారు CC.No. 54/2019 లో 31-05-2024 న వెలువరించిన తీర్పును సవాలు చేస్తూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమిషన్ -I, విజయవాడ వారి వద్ద నా క్లయింట్ శ్రీమతి వడ్లమాని లలితాంబ దాఖలు చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్-I, వారు మీకు పత్రికా ప్రకటన ద్వారా నోటీసు అందజేయవలసిందిగా ఫిర్యాదుదారు నికి ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. సదరు కేసును వాయిదా 30-06-2025 వ తేదీకి ఉన్నది, కావున మీరు ప్రత్యక్షంగా గాని లాయర్ ద్వారా గాని హాజరు కావలసిఉంది. లేనిపక్షంలో మీ పరోక్షమున నిర్ణయం తీసుకోబడును.

(14-05-2025 వ తేదీ, రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ -I, విజయవాడ వారి ఆదేశాల ప్రకారం)

స్థలం : విజయవాడ
తేదీ :
వి. హేమంత్ కుమార్
అడ్వకేట్ విజయవాడ

వార్డుల్లోని సమస్యలపై వినతులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డులోని దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత శుక్రవారం జరిగిన జివిఎంసి కౌన్సిల్లో ప్రస్తావించారు. ఈ మేరకు ఆమె జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్‌చార్జ్ కమిషనర్ హరేంధిరప్రసాద్‌కు, మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. శివాజీనగర్‌లోని ఆర్‌సిసి ప్రధాన గెడ్డ సైడ్ వాల్ పూర్తిగా పడిపోవడం, కాలువ కింది భాగం శిథిలావస్థకు చేరుకుందని, సిద్దార్థనగర్, సాయినగర్, శివశంకర్ నగర్ ప్రాంతాల్లో కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయని వివరించారు. కాలువలు, సిసి రోడ్డు నిర్మించాలని, విష్ణుపురి కాలనీ, ప్రియదర్శిని కాలనీల్లో శిథిలావస్థకు చేరిన కాలువలు, రోడ్లు నిర్మించాలని, పైనాపిల్ కాలనీ సమీపంలో సిఐడి ఆఫీసు వద్ద రహదారి, ఎస్‌ఎస్‌ఎన్ నగర్ శ్మశాన వాటిక ప్రహరీ ఎత్తు పెంచాలని, పైనాపిల్ కాలనీ వద్ద బిటి రోడ్డు నిర్మించాలని పేర్కొన్నారు.

కొమ్మాది : జివిఎంసి 5వ వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరుతూ జివిఎంసి ఇన్‌చార్జి కమిషనర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్‌కు కార్పొరేటర్ మొల్లి హేమలత శుక్రవారం వినతిపత్రం అందించారు. శారదానగర్ కాలనీ కొండ ఎగువ ప్రాంతం నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ బస్టాప్ కు వెళ్లేందుకు రోడ్డు, బొట్టవానిపాలెం, సాయిరాంకాలనీ, మారికవలస రాజీవ్ గృహకల్ప, బోరవానిపాలెం, పరదేశిపాలెంలో శ్మశానవాటికలను అభివృద్ధి పరచాలని, నగరంపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించాలని, రాజీవ్ గృహకల్ప, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీలలో యుజిడి సమస్య పరిష్కారానికి గత కౌన్సిల్ సమావేశాల్లో నిధులు మంజూరైనా ఇంతవరకు పనులు కాలేదని, వెంటనే చేపట్టాలని, మారికవలస గ్రామంలో పార్కు స్థలం ఆక్రమణకు గురి కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని, వైఎస్ఆర్ కాలనీ, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం. కాలనీలకు శ్మశాన వాటిక ఏర్పాటుకు స్థలాలను ఏర్పాటుచేయాలని, బొట్టవానిపాలెం చెరువు సర్వే నెంబర్ 61, నగరంపాలెం సర్వే నెంబర్ 51లో చెరువులు ఆక్రమణకు గురికాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పరచాలని, మారికవలస నుంచి నేషనల్ హైవే వరకు ఉన్న బీటీ రోడ్డును పునర్నిర్మించాలని హేమలత కోరారు. వార్డులో ప్రతి సచివాలయానికి అదనంగా ఇద్దరు చొప్పున పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

5వ వార్డులోని సమస్యలను వివరిస్తున్న కార్పొరేటర్ హేమలత

నేరాలు ఘోరాలు

300 కిలోల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - నక్కపల్లి: మండలంలో జానకయ్యపేటలో శుక్రవారం ఆటోలో రేషన్ బియ్యం తరలిస్తుండగా సీజ్ చేసినట్లు ఎస్ఐ సన్నిబాబు తెలిపారు. రేషన్ బియ్యం గ్రామాల్లో కొనుగోలు చేసుకుని ఆటోలో తరలిస్తుండగా సివిల్ సప్లై డిటి ఆధ్వర్యంలో ఆటోను పట్టుకున్నట్లు తెలిపారు. 300 కేజీల రేషన్ బియ్యం స్వాధీనం తీసుకొని, ఆటోను సీజ్ చేసి, డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ సన్నిబాబు వెల్లడించారు.

ఎక్యుజె గ్రీన్ ఎనర్జీ సంస్థ ప్రారంభం

ప్రజాశక్తి-సీతమ్మధార : గ్రీన్ ఎనర్జీ భవిష్యత్తుకు శక్తి అని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. అక్కయ్యపాలెంలో శుక్రవారం ఎక్యూజే గ్రీన్ ఎనర్జీ సంస్థను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ భావనను మెరుగుపరచడానికి ఈ సంస్థ సేవా లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. విభిన్న అవసరాల కోసం క్లీన్, గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి రూపొందించిన సోలార్ ప్యానెల్ సిస్టమ్‌లో ప్రత్యేకత కలిగి ఉందన్నారు. సౌరశక్తి రంగంలో తమ సంస్థ ఆశాజనకంగా ప్రవేశించిందని ఆ సంస్థ డైరెక్టర్ అమాన్ సిద్ధిక్ జీలాని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ చైర్మన్ వి.ఎ.సిద్ధిఖీ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'అప్పన్న' ఆరాధన రద్దు

ప్రజాశక్తి-వేపగుంట : సింహాచలంలోని శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో లక్ష్మీనారాయణస్వామి వార్షిక కల్యాణమహోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం ఆరాధన రద్దు చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 7 గంటల తర్వాత భక్తులకు దర్శనాలు కూడా ఉండవని పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన స్వాతి హోమం, 10వ తేదీన నృసింహ జయంతి కారణంగా ఆరోజు సాయంత్రం ఆరాధన రద్దు, భక్తులకు సాయంత్రం 5.00 గంటల వరకు మాత్రమే దర్శనాలు ఉంటాయని వివరించారు. 10వ తేదీన గోశాలలో సాయంత్రం 4 గంటల నుంచి నృసింహ జయంతి ఉత్సవం ఉంటుందని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని జివిఎంసి 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం, ఎంహెచ్ఒ కిరణ్‌కుమార్ సూచించారు. వార్డు పరిధి వడ్లపూడి ఆర్‌హెచ్‌సి కాశీపాలెంలో శుక్రవారం డ్రైవే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయరామరాజు, రాజన్ రాజు, దానయ్య, ఆనంద్ కుమార్, ద్రోణాద్రి అప్పలనాయుడు, దుగ్గపు రాజేంద్రప్రసాద్, కడుపుట్ల శ్రీను, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జోన్ జిఎం నియామకం శుభపరిణామం

ప్రజాశక్తి -గోపాలపట్నం : విశాఖ రైల్వే జోన్‌కు జిఎం నియామకం శుభపరిణామమని ప్రభుత్వ విప్ పెతకం శెట్టి గణబాబు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మన చిరకాల వాంఛ అయిన వాల్తేరు రైల్వే జోన్‌కు తొలి అడుగు పడిందన్నారు. అండర్ పాత్, స్టేషన్ అభివృద్ధి తదితర పనులకు సంబంధించి ఇక్క నుంచి ఇక్కడే నిర్ణయాలు తీసుకుంటారు కాబట్టి పనులు వేగంగా జరుగుతాయని చెప్పారు.

పెందుర్తి జూనియర్ కళాశాలలో నాగుపాము

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం పెద్ద నాగుపాము హల్ చల్ చేసింది. సుమారు ఐదున్నర గంటల సమయంలో స్థానిక పత్రిక విలేకరి కార్తీక్ కళాశాల ఆవరణలో నడక కోసం రాగా సుమారు పది అడుగుల నాగుపాము తరగతి గదిలోకి వెళుతూ కనిపించింది. దీన్ని గమనించిన కార్తీక్ గదిలోకి వెళ్లకుండా పామును నిలువరించేందుకు ప్రయత్నించినప్పటికీ వీలు కాలేదు. ఆ గది తాళాలు కూడా అందుబాటులో లేకపోవడం, కాలేజీకి సెలవులు కావడంతో సిబ్బంది ఎవరు లేకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. కళాశాల ఆవరణలో అంత పెద్ద పాము కనిపించడంతో స్థానికులు భయ కంపితులవుతున్నారు. కాలేజీలు ప్రారంభమయ్యేలోపు పాముల బెడద లేకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

నేడు సిపిడబ్ల్యుఎస్ స్కీం వర్కర్ల ధర్నా

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని అనంతపద్మనాభ స్వామి గ్రామీణ తాగునీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న సిపిడబ్ల్యుఎస్ వర్కర్లు శనివారం పద్మనాభం పంచాయతీ పరిధిలో ఉన్న ఇసుకల పాలెం గ్రామంలో గోస్తనీ నది పరివాహక తీరంలోని పంప్ హౌస్ వద్ద ధర్నా చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని సిబ్బందిని కోరారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటివరకు సిబ్బందికి జీతాలు చెల్లించకపోవడంతో ఈ ధర్నాను చేస్తున్నట్లు సిపిడబ్ల్యుఎస్ వర్కర్ రాంబాబు తెలిపారు.

స్టీల్ గ్లాసులు, ప్లేట్లు వితరణ

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు కొండపేట అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల కోసం రిటైర్డ్ ఉపాధ్యాయులు పడాల తాతబాబు ఆర్థిక సాయంతో సమకూర్చిన స్టీల్ గ్లాసులు, ప్లేట్లను అంగన్వాడీ వర్కర్ వరలక్ష్మికి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు నాయకులు ఎర్నింటి వెంకటరావు, సత్యనారాయణ, నామాల సూరిబాబు, మీసాల పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ పరిశీలన

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం మండలం శొంఠ్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్‌ను రాష్ట్ర కెజిబివి సెక్రటరీ దేవానంద రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఆయనతో పాటు విశాఖ జిల్లా విద్యార్థి మిత్ర నోడల్ ఆఫీసర్ సిఎంఒ దేముడు బాబు ఉన్నారు. విద్యార్థి మిత్ర స్టాక్ వివరాలు, రికార్డుల నిర్వహణను వారికి ఎంఇఒ కె.గంగరాజు వివరించారు. ప్రస్తుతం వరకు మండలంలో 80 శాతం విద్యార్థి మిత్ర కిట్స్ పంపిణీ పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన కిట్స్‌ను వచ్చే సోమవారం నాటికి పూర్తిగా పంపిణీ చేస్తామని చెప్పారు.

ప్రతిభ చూపిన విద్యార్థినులకు అభినందన

ప్రజాశక్తి -తగరపువలస : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిట్టివలస జెడ్పీ బాలికల పాఠశాల విద్యార్థినులు మాదాబత్తుల వర్షిణి (588), బొడ్డ వలీవ (578) లను అభినందిస్తూ శుక్రవారం పాఠశాలలో జనసేన వార్డు అధ్యక్షులు పరిమి భువనేశ్వరి, ఎస్ఐ ఎన్.గౌరితో కలిసి బ్యాగ్, వాటర్ బాటిల్, విద్యా సామగ్రి అందజేశారు. హెచ్ఎం రోజా మణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖ కలెక్టరేట్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.రెహమాన్, సహాయ కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్ పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. రాజేశ్వరరావు కడవరకూ తను నమ్మిన కమ్యూనిస్టు విలువలు, సిద్ధాంతం కోసం నిలబడ్డారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.ఎ.భేగం, సిహెచ్.కాసుబాబు పాల్గొన్నారు.

మధురవాడ : సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు జయంతిని నగరంలో పలుచోట్ల శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు నివాళులర్పించి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామ్యవాది, తెలంగాణా సాయుధ పోరాటంలో నాయకుడు. రాజేశ్వరరావు సంపన్న రైతు కుటుంబంలో జన్మించాడని, దాదాపు 28 సంవత్సరాలు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండి ఆనారోగ్యకారణాలతో తప్పుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొల్లి మేఘరావు, పి.కాంతమ్మ, జి.వేళంగినిరావు, బి.కేశవయ్య తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : సిపిఐ జాతీయ సమితి పూర్వ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు జయంతిని పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్‌లో నిర్వహించారు. చంద్ర రాజేశ్వరరావు చిత్ర పటానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ, కె.వనజాక్షి, జి.ఆనంద్, కె.అచ్యుతరావు ,పి. దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

రేపు జానపద కళా సంబరాలు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఉత్తరాంధ్ర నవచైతన్య కళానాట్య సంక్షేమ సంఘం 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తరాంధ్ర అధ్యక్షులు పిల్లి వీర్రాజు ఆధ్వర్యాన ఆరిలోవ కాలనీ, శివాజీనగర్-2, ముత్యాలమ్మ గుడి వద్ద ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి ఎంవి.రాజశేఖర్ తెలిపారు.

యోగాతో ఆరోగ్య సంరక్షణ

ప్రజాశక్తి -యంత్రాంగం

మాధవధార : ఆరోగ్య సంరక్షణకు యోగా సహకరిస్తుందని బొట్టా నరసింహారావు ఫౌండేషన్ ట్రస్ట్ యోగ శిక్షకులు సత్యనారాయణ తెలిపారు. కంచరపాలెంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో విద్యార్థులకు బిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యాన యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచి ఆహారపు అలవాట్లు కూడా నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీకాంత్, సహాయ ప్రిన్సిపల్ ఉమాశంకర్, బిఎన్ఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వాహకులు ఎస్.అప్పలరాజు, పి.రామారావు, పద్మ, విజయలక్ష్మి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్రకారాగారంలో యోగాసనాలు

ఆరిలోవ : ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పరస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విశాఖ కేంద్రకారాగారం, ఓపెన్ ఆడిటోరియంలో ఖైదీలకు ఒక గంటపాటు యోగా నిర్వహించినట్టు కేంద్రకారాగారం పర్యవేక్షణాధికారి మహేష్ బాబు తెలిపారు. ఖైదీలందరూ రోజూ యోగా చేద్దాం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం అని నినదించారు. ఈ కార్యక్రమం ద్వారా ఖైదీల ఆరోగ్యానికి, శక్తికి, మానసిక శాంతికి, మానసిక ఉల్లాసానికి మేలు కలిగించే దుద్దేశ్యంతో యోగా కార్యక్రమం నిర్వహించినట్టు జైలు సూరెంటెండెంట్ మహేష్‌బాబు తెలిపారు.

విశాఖ కలెక్టరేట్ : యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని విశాఖ ఆర్‌టిసి డిపో మేనేజర్ కె.గంగాధర్‌రావు అన్నారు. శుక్రవారం డిపోలో ఉదయం 7 నుంచి 8 వరకూ ఆర్‌టిసి అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు నిర్వహించారు. డిపో విజిలెన్స్, సెక్యూరిటీ ఆఫీసర్ దుర్గాప్రసాద్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

8న పోర్టు స్టేడియంలో యోగాంధ్ర

ఆదివారం పోర్టు స్టేడియంలో వెయ్యి మందితో యోగాంధ్ర వేడుకలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఆ రోజు ఉదయం 6.30 గంటల నుంచి యోగా అసోసియేషన్ సభ్యులు, యుసిడి సభ్యులు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్లు మొత్తం వెయ్యిమంది కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు.

నర్సీపట్నం టౌన్: స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర అధ్యక్షతన శారదా నగర్ నలంద పాఠశాల ప్రాంగణంలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యాన బాలికలతో యోగా ప్రదర్శన నిర్వహించారు. యోగా గురువు రాయపురెడ్డి శ్రీనివాసరావు, ఆయుష్ వైద్యులు యశోదా దేవిలు యోగా సాధన చేయించారు. మెప్మా టౌన్ మేనేజర్ రమా దేవి, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

నక్కపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో యోగాంధ్రలో భాగంగా విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. యోగా గురువు డి.రాంబాబు, ఈవోఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు పోటీలను పర్యవేక్షించారు.

రక్తదాన శిబిరం పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

ఉక్కు రక్షణకు 14న రక్తదానం

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకు రక్తదానం చేద్దామని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యాన 8వ సారి జరుగుతున్న రక్తదానం కార్యక్రమ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయోధ్యరామ్ మాట్లాడుతూ, గతంలో ఏడుసార్లు రక్తదానం చేసి స్టీల్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ 100 శాతం వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా 1600 రోజులుగా ఐక్య పోరాటాలు చేస్తున్నామని చెప్పారు. కానీ ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించి కార్మికుల జీవితాలను, ప్లాంట్ భవిష్యత్తును మరింత సంక్షోభంలోకి నెట్టే విధంగా చర్యలు చేపడుతోందని వివరించారు. ఈ సమయంలో కార్మిక వర్గం మరింత ఐక్యంగా తమ రక్తాన్ని దానం చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పెద్ద ఎత్తున కార్మిక వర్గం ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రక్తదాన శిబిరం నిర్వాహకులు బి.అప్పారావు మాట్లాడుతూ, జూన్ 14న ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఉక్కునగరం (సిడబ్ల్యుసి-1) అంబేద్కర్ కళాక్షేత్రంలో శిబిరం ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ, రక్తదానం చేయడానికి పెద్ద ఎత్తున కార్మిక వర్గం సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.శ్రీనివాసరాజు, కె.గంగాధర్, వివిడి.పూర్ణచంద్రరావు, కె.శ్రీనివాస్, సూరిబాబు, శ్రీనివాసరెడ్డి, బొంజుబాబు, పివికె.రాజు, కోయిలాడ శ్రీనివాస్, వివిధ విభాగాల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కంచరపాలెం : కంచరపాలెం జోన్ కాంట్రాక్టు కార్మిక సంఘం (సిఐటియు) మహాసభలో 16 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కంచరపాలెం జోన్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం మహాసభ కంచరపాలెం సిఐటియు ఆఫీస్‌లో శుక్రవారం నిర్వహించారు. జోన్లో ఉన్న కార్మికులందరూ మహాసభలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమైన తీర్మానాలు చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానంగా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తక్షణమే ఈ నిర్ణయం ఉపసంహరించుకొని, 8 గంటల పనిని కొనసాగించాలని తీర్మానం చేశారు. పారిశుధ్యాన్ని ప్రైవేట్ పరం చేస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించడాన్ని ఈ మహాసభ తీవ్రంగా వ్యతిరేకించిందని పేర్కొన్నారు. తక్షణమే ఈ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మున్సిపల్ కార్మికుల ఇతర అన్ని రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తీర్మానం చేశారు. ఈ తీర్మానాల కోసం రాబోయే కాలంలో వీరోచితమైన పోరాటాలు చేయాలని కార్మికులకు వక్తలు పిలుపునిచ్చారు.

కమిటీ ఎన్నిక

ఈ మహాసభలో 16 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఎస్.రమణ, అధ్యక్షులుగా వి.సీతాలక్ష్మి, కార్యదర్శిగా ఒ.అప్పారావు, కార్యదర్శివర్గ సభ్యులుగా వి.మహేశ్వరి, ఎస్.శ్రావణ్‌కుమార్, పి.రాజు, కె.బాలరాజు, ఎం.సత్యవతి, ఎ.కంతల్లి, ఎ.అప్పలరాజు, సిహెచ్ శ్రీనివాసరావు, వై.నూకరాజు, బి.ఉమామహేశ్వరి, ఎం.నూకరాజు, ఎం.సింహాచలం, ఎం.సాధూరావు తదితరులు ఎన్నికయ్యారు.

క్రీడా ప్రాంగణం పరిశీలన

ప్రజాశక్తి -గోపాలపట్నం : గోపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గణబాబు శుక్రవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. క్రీడలకు, క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.

పన్నుల పెంపుపైనే శ్రద్ధ.. సవరణల్లో అశ్రద్ధ..

ప్రజాశక్తి -గాజువాక : రాష్ట్ర ప్రభుత్వం పన్నులు పెంచాలని చెపితే ఆఘమేఘాల మీద వాతలు వేసే అధికారులు వారు చేసిన పొరపాట్లతో పడిన భారాలను తగ్గించడంలో మాత్రం ఎటువంటి శ్రద్ధ చూపడంలేదు. అధికారులు చేసిన పొరపాట్ల కారణంగా పెరిగిన పన్నులు తగ్గించాలని జివిఎంసి గాజువాక జోన్ పరిధిలో ఉన్న పలువురు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారు నుంచి స్పందన ఉండడం లేదు.

జివిఎంసి గాజువాక జోన్ పరిధిలో మొత్తం 1.25 లక్షల మంది ఇంటి పన్ను కలిగి ఉన్నారు. వీరిలో కమర్షియల్, రెసిడెన్షియల్ ఉన్నాయి. 2021వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం విలువ ఆధారిత పన్ను వేయడంతో రెసిడెన్షియల్‌కు 15 శాతం, కమర్షియల్ 30 శాతం చొప్పున పన్నుల పెంచాలని నిర్ణయించారు. ఆ ప్రకారం పన్నులు పెంచారు. వాటిని రద్దుచేస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చినా నేటికీ ఆ దిశగా చర్యలు లేవు. గత ప్రభుత్వ హయాంలో సివి పద్ధతి ప్రకారం ప్రతి ఇంటికీ వెళ్లి అప్‌లోడ్ చేశారు. ఆ సమయంలో కొన్ని ఇళ్లకు ప్లాన్ అప్రూవల్ కాపీని అప్పుడున్న అధికారులు అప్‌లోడ్ చేయకపోవడంతో ప్రజలకు పన్ను రెట్టింపుతో పాటు 100 శాతం పెనాల్టీ వేశారు. అధికారుల తప్పిదం కారణంగా తలెత్తిన ఈ సమస్యను మాత్రం వారు పరిష్కరించడంలేదు. ప్రజలపై భారాలు పడుతున్నాయి. ఇటువంటి సమస్యతో తోకాడలోని సమైక్య అపార్ట్‌మెంట్, 70వ వార్డులోని మరో రెండు అపార్ట్‌మెంట్ల ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. ఈ సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్థానిక అధికారులు చేతులెత్తేస్తున్నారు. అమరావతి నుంచి నిర్ణయం రావాలని చెప్పడంతో స్థానికులకు భారాలు తప్పడంలేదు. పన్నులు పెంచడంలో మాత్రం పూర్తి అధికారాలు ఉన్నట్లు వ్యవహరిస్తారని పలువురు విమర్శిస్తున్నారు.

రూ.30 కోట్లు పన్నులు పెంచాలట

గాజువాక జోన్ పరిధిలో ఈ ఏడాది రూ.30 కోట్లు పన్నులు పెంచే లక్ష్యంతో రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్షలు మీద సమీక్షలు పెడుతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.50 కోట్ల వరకు పన్నులు పెంచారు. అది చాలదని మరలా కొత్తగా మరో రూ.30 కోట్లకు పెంచుతూ ప్రణాళికలు తయారుచేయాలని సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇది అమల్లోకి వస్తే గాజువాక ప్రజలపై పన్నుల భారం ఏమేరకు పడబోతుందో తెలుస్తుంది.

పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ ఆపాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ ఆపాలని పోర్టు సిఐటియు నాయకులు కె.సత్యనారాయణ డిమాండ్ చేశారు. పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఆసుపత్రి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 249వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలనుద్దేశించి సత్యనారాయణ మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ టెండర్‌కు ఎవరూ రాకపోయినా మరలా మరలా వాయిదాలు వేస్తూ కొత్త టెండర్ వేస్తూ ఎలాగైనా ప్రయివేట్ పరం చేయాలని చూడడం దుర్మార్గం అన్నారు. పోర్టు సొంత నిధులతోనే అభివృద్ధి చేయాలని డిమాండ్‌చేశారు. హాస్పిటల్ ప్రయివేటీకరణపై రాష్ట్రంలో ఉన్న టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం స్పందించాలన్నారు. హాస్పిటల్ ప్రయివేటీకరణ అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని, సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రయివేటుకు అప్పగించడం అనర్థమని తెలిపారు. విశాఖపట్నం పోర్టు విశాఖ అభివృద్ధిలో కీలకమని, ఏటా మున్సిపాలిటీకి సగటున రూ.65 కోట్ల పన్నులు కడుతోందని పేర్కొన్నారు. పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్స్, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రయివేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, దీన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రయివేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోర్టు యూనియన్ నాయకులు జె.సత్యనారాయణ, సిహెచ్ త్రినాధరావు, బి.జగన్, ఈశ్వరరావు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు డ్రోన్ అందజేత

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ, సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో నిర్మితమవుతున్న ఇన్ ఆర్బిట్ మాల్ యాజమాన్యం కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా అధునాతనమైన ఒక డ్రోన్‌ను నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ద్వారా పోలీసు శాఖకు అందించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, డ్రోన్‌లను ఒక పక్క క్రైమ్ ప్రివెన్షన్, మరో పక్క క్రైమ్ డిటెక్షన్‌కు, వివిఐపి బందోబస్తులకు, నిఘాకు వినియోగిస్తామని తెలిపారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే డ్రోన్ నిఘాతో పూర్తిగా అరికట్టవచ్చని చెప్పారు. రాన్నున రోజులలో మరిన్ని డ్రోన్లు నగర పోలీసు శాఖ వినియోగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలీసు ఉన్నతాధికారులతో పాటుగా ఇన్ ఆర్బిట్ మాల్స్ ప్రతినిధులు యూసఫ్ మియాన్ సయ్యద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, నరేంద్ర హెూరే, రామ్ సత్యదేవ్, అకౌంటెంట్ పాల్గొన్నారు.

ఆలయాల వార్షికోత్సవాలు

ప్రజాశక్తి -పద్మనాభం : మండల కేంద్రమైన పద్మనాభం జంక్షన్‌లో ఉన్న శ్రీవిఘ్నేశ్వర, షిరిడి సాయిబాబా, శ్రీ పార్వతమ్మ ఆలయాల 21వ వార్షికోత్సవం శుక్రవారం ఆలయ ధర్మకర్త మకర అప్పలనాయుడు ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 3000 మంది పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

'న్యూలైఫ్'లో ఒత్తిడి లేని విద్య

డైరెక్టర్ శ్యామ్ మాథ్యూస్, జయ శ్యామ్

ప్రజాశక్తి- ఆనందపురం : ఒత్తిడి లేని విద్య, విలువలతో కూడిన బోధన అందించడమే లక్ష్యంగా న్యూలైఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఏర్పాటుచేసినట్లు డైరెక్టర్ కె.శ్యామ్ మాథ్యూస్ తెలిపారు. 19 ఏళ్ల క్రితం గొట్టిపల్లిలో స్థాపితమైన ఈ పాఠశాల లాభాపేక్ష కాకుండా సేవా దృక్పథంతో నడుపుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. పాఠశాలలో డిజిటల్ తరగతులు, కంప్యూటర్ విద్య, సైన్స్ ల్యాబ్‌లు, విశాలమైన లైబ్రరీ, ఆహ్లాదకరమైన వాతావరణం, సువిశాలమైన ఆటస్థలం ఉన్నాయని వివరించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అంకితభావంతో బోధిస్తున్నారని తెలిపారు.

విద్యార్థుల మానసిక అభివృద్ధికి దోహదపడేలా నూతన విద్యా విధానాలతో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు అబాకస్ కోర్సులు, 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఐఐటి/నీట్ ప్రిపరేటరీ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తగిన శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. అన్ని ప్రాంతాల విద్యార్థుల కోసం బస్సు సదుపాయం, హాస్టల్ వసతి ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ, సత్ప్రవర్తన కలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, వివరాలకు 79813 68318, 98662 94441, 98661 02251 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

విలువలతో కూడిన విద్యే 'శ్రీముద్ర' ధ్యేయం

ప్రజాశక్తి -ఆనందపురం : గ్రామీణ ప్రాంతాలలో నర్సరీ నుంచి కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ధ్యేయంగా శ్రీముద్ర స్కూల్ ప్రారంభించామని పాఠశాల డైరెక్టర్లు కాకర సురేష్, పల్లి వీరాస్వామి, చైర్మన్ కె.లహరి పేర్కొన్నారు. మండలంలోని ఆనందపురం పంచాయతీ పరిధి బోని రోడ్డును ఆనుకొని శ్రీముద్ర పాఠశాలను ప్రారంభించి నర్సరీ నుంచి 7వ తరగతి వరకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విలువలతో కూడిన విద్యను గ్రామీణ స్థాయిలో అందిస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటికే బీపీ కల్లాల రోడ్డులో ప్లే స్కూల్ ది ఐ ప్రారంభించి 120 మంది చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పిస్తున్నామని చెప్పారు. స్టేట్, సిబిఎస్ఇ సిలబస్‌ను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యతో పాటు కరాటే, యోగా, డాన్స్, వ్యాయామ ఉపాధ్యాయులచే ఆటల్లో శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. సుదూర ప్రాంత పిల్లలకు బస్సు సౌకర్యం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ఐటిబిపి పిల్లలకు సిబిఎస్ఇ సిలబస్‌తో శిక్షణ ఇస్తున్నామని వివరించారు.

పాఠశాల డైరెక్టర్లు లహరి, సురేష్ కుమార్, వీరాస్వామి

శ్రద్ధాంజలి

కీ॥శే॥ మొతికి రామారావు గారు
గాజువాక మార్కెటింగ్ చిల్లర వర్తకుల సంఘం అధ్యక్షులు
చినగంట్యాడ సిపిఐ శాఖ సభ్యులు
మా అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించి, మీ అకాల మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

ఎ.జె.స్టాలిన్
సిపిఐ
రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు

సిపిఐ నాయకులు
కసిరెడ్డి సత్యనారాయణ
జి.ఆనంద్
కె.అచ్యుతరావు
అప్పారి విష్ణుమూర్తి

గాజువాక మార్కెట్ చిల్లర వర్తక సంఘం
కర్రి వెంకటేశ్వరరావు
ఎ.సూరిబాబు
ఎస్.కె.సలీం
పి.ఈశ్వరరావు
వై.ఎస్.ఆర్.సాయి
బి.ఆర్.రాము
బి.ఆర్.నాయుడు
ఎ.గోవింద్
కె.మాధవరావు
టి.చిన్నారావు

పని గంటల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించాలి

జివిఎంసి కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి. -అనకాపల్లి : రాష్ట్రంలో కార్మికుల పని గంటల పెంపు, నైట్ షిఫ్ట్‌లో మహిళలతో పని చేయించడానికిం అనుగుణంగా కార్మిక చట్టాల్లో మార్పులు చేస్తూ కూటమి ప్రభుత్వ క్యాబినెట్ చేసిన నిర్ణయాలను తక్షణమే నిలిపివేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకరరావు డిమాండ్ చేశారు. వీటి అమలుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. శుక్రవారం లేబర్ కోడ్స్ అమలుపై జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద కార్మికులతో కలసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ,

సిఐటియు ఆధ్వర్యాన కార్మికుల నిరసన

బిజెపి ప్రభుత్వ అడుగుజాడల్లో చంద్రబాబు కూటమి ప్రభుత్వం నడుస్తుందని మండిపడ్డారు. బ్రిటిష్ కాలం నాడే కార్మిక వర్గం పోరాడి 8 గంటల పని దినాలను 10 నుంచి 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికుల శ్రమను మరింత దోపిడీ చేసుకునేందుకు పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు అవకాశం కల్పించడం దుర్మార్గమన్నారు. లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేతగాని కూటమి పాలకులు, మహిళ సాధికారత అని గొప్పగా చెప్పుకుంటూ రాత్రి వేళల్లో వారిని పనిచేసేలా అనుమతించడం సరికాదన్నారు. రాష్ట్రంలో లేబర్ కోడ్స్ అమలు నిలిపివేయాలని, లేని పక్షంలో వచ్చేనెల 9న కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమ్మెకు సిద్ధం కాబోతుందని హెచ్చరించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు నూకరాజు, సంతోష్ ,శ్రీను, పోలరావు పాల్గొన్నారు.

బుచ్చయ్య పేట :కార్మికులకు పనిసమయాన్ని 8 గంటల నుంచి 12 గంటలకు పెంచుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ కేబినెట్ నిర్ణయించడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం బుచ్చయ్యపేటలో యూనియన్

బుచ్చయ్యపేటలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

మండల సమావేశంలో జిల్లా కోశాధికారి వి వి శ్రీనివాసరావు మాట్డాఉతూ, కేంద్ర బిజెపి అడుగుజాడల్లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నడుస్తూ కార్మికుల కడుపు కొట్టి పెట్టుబడిదారులకు దాసోహం కావడం దుర్మార్గమన్నారు. మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికుల హక్కులు కాలరాస్తుంటే, కూటమి ప్రభుత్వం అదే బాటలో వెళ్లడాన్ని వ్యతిరేకిస్తూ, రాబోయే రోజుల్లో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. మండల కార్యదర్శి పి.సాంబశివరావు, అప్పారావు, యేసు, చిలికి బాబు, ఎస్.లక్ష్మి,ఈశ్వరమ్మ, ఎస్.దేముడమ్మ పాల్గొన్నారు.

టెన్త్ మూల్యాంకనంలో కూటమి ఫెయిల్

వైఎస్ఆర్ఎస్‌యు జిల్లా అధ్యక్షుడు హేమంత్‌కుమార్

ప్రజాశక్తి - పరవాడ : పదవతరగతి మూల్యాంకనంలో లోపాలతో ఫెయిల్ చేసి, విద్యార్థులను మానసిక క్షోభకు గురయ్యేందుకు కారణమైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్ఆర్ఎస్‌యు జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి హేమంత్‌కుమార్ అన్నారు. శుక్రవారం అనకాపల్లి పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలోని అడిషనల్ డైరెక్టర్ రామజ్యోతిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పెందుర్తి విద్యార్థి విభాగం అధ్యక్షుడు చరణ రాజ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉగ్గిన నాగార్జున, జిల్లాకో కన్వీనర్ బోడి వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

నేడు తాగునీటి సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ (జివిఎంసి) జోన్ - 3, 5,8 పరిధిలో జూన్ 7న తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జివిఎంసి ఇన్‌చార్జి ప్రధాన ఇంజనీర్ కె. వి.ఎన్.రవి శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. జివిఎంసి రైవాడ తాగునీటి సరఫరా పథకం ద్వారా నరవ నుంచి టి.ఎస్.ఆర్‌కు వచ్చు తాగునీటి సరఫరా జరిగే ప్రధాన పి.డబ్ల్యూ.డి పంపుహౌస్‌లో 11 కెవి/ 33 కెవి విద్యుత్ మరమ్మత్తులు జరుగు నిమిత్తం జూన్ 7వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తాగునీటి సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-అనకాపల్లి :పారా క్రీడాకారులకు ప్రభుత్వాలు కల్పిస్తున్న రిజర్వేషన్లు, ఇతర ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు ఎపి పారా స్పోర్ట్స్ అసోసియేషన్ చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి అసయ్య, ఎపి పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వి రామస్వామి అన్నారు. అనకాపల్లి వచ్చిన చైతన్యయాత్రను అనకాపల్లి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్, వికలాంగ ఉద్యోగుల అసోసియేషన్ కొరుప్రోలు వెంకటేశ్వరావు, రాష్ట్ర టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ పైసా మాస్టారు స్వాగతించారు. చైతన్యయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి అసయ్య, మాట్లాడుతూ జిఒ 4 ద్వారా ప్రభుత్వ ఉద్యోగ నియామాకాల్లో పారా క్రీడాకారులకు 3శాతం రిజర్వేషన్లు కేటాయించడం అద్భుతమైన అవకాశమన్నారు. ఎటువంటి రాత పరీక్ష లేకుండానే విద్యార్హతను బట్టి ఉద్యోగాలు కల్పిస్తుందని, అంతేకాకుండా ఒలింపిక్స్, ఆసియన్ గేమ్స్‌లో పతకాలు సాధించిన పారా క్రీడాకారులకు నగదు ప్రోత్సాహం అందజేస్తుందన్నారు. దీనిపై వికలాంగుల్లో అవగాహనకు చైతన్యయాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గనిరెడ్డి రాము, అనకాపల్లి జిల్లా బదిరుల సంఘం అధ్యక్షులు వేదుల చంద్రశేఖర్, చోడవరం వికలాంగుల సమాఖ్య శరగడం నాగభూషణం పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని అయ్యన్నపాలెం పంచాయతీ శివారు దుడ్డువాక గ్రామంలో సంతాన గోపాలకృష్ణ సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో శుక్రవారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ ఉత్సవ కమిటీ, ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానికసర్పంచ్ బుధిరెడ్ల శ్రీలక్ష్మి కనకరాజు, భూదేవి చెరువు నీటి సంఘం అధ్యక్షులు దొగ్గ చంద్రశేఖర్ నాయుడు, బైలపూడి హరగోపాల్, గ్రామ పెద్దలు దొగ్గ దేముడు, సాయి, గణేష్, ఇందల రమణ, బలిరెడ్డి అప్పారావు, గండి దుర్గ ప్రసాద్, బైలపూడి దేముడు బాబు, కంచిపటి రాంబాబు, అమరపిన్ని నరసింగరావు పాల్గొన్నారు,

కృష్టాపురం వద్ద బోల్తా పడ్డ బ్రాండిక్స్ ఉద్యోగుల బస్సు

బ్రాండిక్స్ బస్సు బోల్తా

30 మంది మహిళా కార్మికులకు గాయాలు

క్షతగాత్రులకు సిఐటియు నేతల పరామర్శ

ప్రజాశక్తి - యలమంచిలి :మహిళా ఉద్యోగులతో వెళ్తున్న బ్రాండిక్స్ కంపెనీ బస్సు శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు బోల్తా పడి తలకిందులైన ఘటనలో 30మంది గాయపడ్డారు. వివరాలివి.

అచ్యుతాపురం సెజ్‌లో బ్రాండిక్స్ కంపెనీ ఎ షిఫ్ట కార్మికులు శుక్రవారం ఉదయం 4.30 గంటలకు ఏటికొప్పాక నుంచి బస్సులో బయలుదేరారు. ఏటికొప్పాక నుంచి బయలుదేరిన బస్సులో ఏటికొప్పాకతో మార్గమధ్యలో పేటబయ్యవరం, లక్కవరం గ్రామాల కార్మికులు కూడా బస్సులో ఎక్కారు. అయితే బస్సు లక్కవరం చేరే సరికి స్టీరింగ్‌పనిచేయక అదుపు తప్పడంతో రోడ్డు పక్కన పల్టీ కొట్టి, బస్సు పూర్తిగా తలకిందులైంది. ఈ ప్రమాదంలో 39మంది మహిళా కార్మికులకు గాయాలుకాగా, విషమంగా ఉన్నవారికి అనకాపల్లి ఎన్‌టిఆర్ ఆసుపత్రికి, మిగిలిన వారిని అచ్యుతాపురం ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందించారు. కాగా ఇటీవల బ్రాండిక్స్ బస్సులు తరచూ ప్రమాదాలకు గురికావడంపై ఆందోళన వ్యక్తమౌతోంది.

భద్రతలో నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు

సరైన భద్రతా చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వల్లే ఇటీవల తరచుగా బ్రాండిక్స్ బస్సులు ప్రమాదానికి గురౌతున్నాయని సిఐటియు ఎలమంచిలి మండల కార్యదర్శి చింతకాయల శివాజీ, రాము మండిపడ్డారు. శుక్రవారం ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ప్రమాద వివరాలపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, జీవనభృతి అందజేయాలని డిమాండ్ చేశారు. వరుస ప్రమాదాల నేపథ్యంలో బ్రాండిక్స్ బస్సుల కాంట్రాక్టు యాజమాన్యం నిర్లక్ష్యం వీడి తగు భద్రతా చర్యలు చేపట్టాలని, దీనికి కంపెనీ యాజమాన్యం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

బాధితులకు పరామర్శ

అనకాపల్లి : బ్రాండిక్స్ బస్సు ప్రమాదంలో గాయపడిన మహిళా కార్మికులను శుక్రవారం స్థానిక బెనర్జీ ఆసుపత్రిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకరరావు, జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు పరామర్శించారు. ప్రమాద బాధితులకు నష్టపరిహారంతో పాటు వేతనంతో కూడిన సెలవులు, మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రమాదంలో గాయపడిన 25 మంది మహిళా ఉద్యోగులు అచ్యుతాపురం ప్రైవేట్ హాస్పిటల్ లోనే చికిత్స పొందగా, సీరియస్‌గా ఉన్న జి.లక్ష్మి, ఎం.విజయ, టి.లక్ష్మి, టి.పార్వతులను అనకాపల్లి బెనర్జీ హాస్పిటల్‌కు తరలించారు. బ్రాండిక్స్‌లోతరచూ ప్రమాదాల నేపథ్యంలో పునరావృతం కాకుండా యాజ మాన్యం తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శిస్తున్న సిఐటియు నేతలు

పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు, వార్డెన్ల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి- అనకాపల్లి: జిల్లాలో ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ప్రస్తుత విద్యాసంవత్సరంలో కొత్తగా ప్రారంభించనున్న టైప్ 4 కెజిబివి బాలికల హాస్టల్స్ నిర్వహణకు గెస్ట్ ప్రాతిపదికన పార్ట్ టైమ్ ఇనస్ట్రక్టర్, వార్డెన్ పోస్టులకు అర్హుల నుంచి ఈనెల 10లోగా దరఖాస్తులు కోరనున్నట్లు సమగ్ర శిక్ష, అదనపు పథక సమన్వయకర్త ఆర్.జయప్రకాష్ తెలిపారు. జిల్లాలో నాతవరం మండలం డి. ఎర్రవరం, కె. కోటపాడు, ఎస్. రాయవరం మండలం దార్లపూడి, రాంబిల్లి, వి. మాడుగుల, సబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నియామకాలకు కార్యాలయ పనివేళల్లో దరఖాస్తులు అందజేయాలని సూచించారు..2024 సెప్టెంబర్ 23న వెలువడిన నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకొని ఎంపికవ్వని అభ్యర్థులు కూడా తమ అంగీకారం తెలుపుతూ దరఖాస్తు సమర్పించాలని కోరారు. అర్హతలు, ఇతర వివరాలకు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

అగ్రహారం గ్రామాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

పశువుల నీటి తొట్టె ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొణతాల

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలంలోనిచింతనిప్పుల అగ్రహారం గ్రామాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే కొణతాల రామకష్ణ అన్నారు. శుక్రవారం అగ్రహారం గ్రామంలో ఆకస్మిక పర్యటన చేశారు. గ్రామంలో పశువుల నీటి తొట్టెను ప్రారంభించారు. గ్రామంలో మొక్కలు నాటారు. అమృత సరోవర్ పథకంలో కోనేరు అభివృద్ధిలో వాకింగ్ ట్రాక్ నిర్మాణం, మరిడిమాంబ గుడి నుండి గొల్లపేట హైవే వరకు మట్టి రోడ్డును పరిశీలించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా తమ గ్రామాభివృద్ధికి చొరవ చూపుతున్న ఎమ్మెల్యే కొణతాలకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, తుమ్మపాల ఎంపిటిసి చదరం నాగేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు కర్రి బాబి పలువురు అధికారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఇ పార్కు ప్రారంభం

మండలంలోని కోడూరు వద్ద ఎంఎస్ఎంఇ పార్కును శుక్రవారం కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంఎస్ఎంఇ పార్కుతో పరిశ్రమలు వచ్చి ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అనంతరం కోడూరు నుండి పీతపాలెం వరకు రూ.79.42 లక్షల ఉపాధి నిధులతో నిర్మించిన రెండు కిలోమీటర్ల తారు రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ షేక్ ఆయిషా, ఎంపిపి గొర్లి సూరిబాబు, సర్పంచ్ సేనాపతి లక్ష్మీ శ్రీనివాస్, తుమ్మపాల ఎంపిటిసి సభ్యులు చదరం నాగేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు కర్రి బాబి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాల సంఘం అధ్యక్షునిగా ప్రకాష్

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని సోమవరం గ్రామంలోని విశాఖ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షునిగా గూడెపు ప్రకాష్ ఎన్నికయ్యారు. విశాఖ డైయిరి సూపర్‌వైజర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో ప్రకాష్‌ను మరోమారు పాలసంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసురావు మాట్లాడుతూ ఇరవై ఏళ్లుగా పాలసంఘం అధ్యక్షునిగా ఉన్న ప్రకాష్‌ను మరోమారు సభ్యరైతులంతా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా అతనిపై ఉన్న నమ్మకం స్పష్టమౌతోందన్నారు. ప్రకాష్‌ను దుశ్శాలువాతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో కర్రి దుర్గ నాయుడు, జెర్రిపోతుల నూకునాయుడు, తెరపల్లి శ్రీను, కర్రి నాగసత్య శ్రీను, గొంతిని నూకరాజు, గ్రామ పెద్దలు, పాడి రైతులు పాల్గొన్నారు

టిడిపి గ్రీవెన్స్‌కు 55 వినతులు

ప్రజాశక్తి-పరవాడ: స్థానిక టిడిపి కార్యాలయంలో పెందుర్తి నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 55మంది నుంచి అర్జీలు స్వీకరించారు. పార్మసిటీ కంపెనీల కాలుష్య, రెవెన్యూ, పెన్షన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అర్జీలు వచ్చాయి. సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను పరిష్కరిస్తామని బాబ్జీ హామీనిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా, నాయకులు కన్నూరు వెంకటరమణ, అట్టా సన్యాసి అప్పారావు, ఇందల కొండలరావు, బొండా తాతారావు, బొండా సన్నిదేముడు, సూరాడ బంగారురాజు, రాయవరపు దేవుడు, కోమటి వెంకటరమణ, రొంగల గోపాల కష్ణ, బంధం వెంకటరమణ,గొర్లె కనకారావు, సారిపల్లి జోగి నాయుడు, పైల రామచంద్రరావు, పైల అక్కు నాయుడు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి.-సబ్బవరం : మండలంలోని ఇరువాడ పంచాయతీ కృపా సహకార కేంద్రంలో ప్రతి నెలా నిర్వహిస్తున్న హత్తుకునే చేతులు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రేస్ ఆఫ్ గాడ్ ట్రస్ట్ చైర్మన్ పువ్వల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులు 30మందికి నిత్యవసరాలను మాజీ జెడ్‌పిటిసి కోటాన రాము అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ టస్ట్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ, పేదలకు, వితంతువులకు, విద్యార్థులకు సాయపడడం, వితంతువులకు ఇళ్లుకట్టించడం వంటి సేవా కార్యాక్రమాలు నిర్వహించిన ఫాస్టర్ విజయ్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఇషాక్, మ్యాథ్యూ, తేజ, రమ్య, స్మైలీ పాల్గొన్నారు

అన్నదాన షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయం వద్ద గల సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహకారంతో నిర్వహించే అన్నసమారాధనకు అవసరమైన షెడ్ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎండావానల్లో అన్నసమారాధనకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు దాతల సహకారంతో దీన్ని నిర్మిస్తున్నారు. స్థానిక సర్పంచ్ చల్లా లక్ష్మీనాయుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, మాజీ సర్పంచ్ చల్లా తాతీయలు, సిద్ధు, కె.అప్పలరాజు పాల్గొన్నారు.

ఎన్‌సిసి వార్షిక శిక్షణా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి.-సబ్బవరం : స్థానిక దామోదరం సంజీవయ్య జాతీయ లా యూనివర్సిటీలో 10 రోజుల పాటు ఎన్‌సిసి వార్షిక శిక్షణా శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. శిబిరంలో ఎన్‌సిసి క్యాడట్స్‌కు డ్రిల్, వెపన్‌ఫైరింగ్, టెంట్ పిచింగ్, ఫిజికల్ ట్రైనింగ్, యోగ, ఆరోగ్యం, పరిశుభ్రత, వ్యక్తిగత వికాసం, ఫైర్ సేఫ్టీ మొదలైన అంశాలపై అవగాహన కల్పిస్తారు. క్యాంపులో 13వ ఆంధ్ర బెటాలియన్‌కు చెందిన వివిధ కళాశాలలు, స్కూల్స్ నుండి 468 మంది కాడేట్స్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కమాండంట్ లెఫ్టినెంట్ కల్నల్ స్వర్నిమ్ ప్రభాత్ మాట్లాడుతూ ఎన్‌సిసి క్యాంపును ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ మాదాసు విశ్వచంద్రనాధ్ మాట్లాడుతూ ఎన్‌సిసి క్యాడెట్స్ భవిష్యత్తులో రక్షణరంగంలో మంచి స్థాయి కి చేరుకోవాలని ఆకాంక్షించారు. శిబిరంలో సుబేధార్ మేజర్ శ్రీనివాసరావు,12 మంది ఎన్‌సి ఆఫీసర్స్, 16 మంది పిఐ స్టాఫ్ పాల్గొన్నారు.

కార్మిక గుర్తింపు కార్డులు పొందండి

ప్రజాశక్తి- వడ్డాది :అర్హులైన కార్మికులంతా గుర్తింపు కార్డులు పొందాలని, విధుల్లో ఉండి ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం అన్నివేళలా ఆదుకుంటుందని అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జి లేబర్ కమిషనర్ కె.వసంతరావు తెలిపారు.శుక్రవారం బుచ్చయ్యపేట మండలం ఎల్‌బిపి అగ్రహారం రెవెన్యూ పరిధిలో శాంతి ఆయిల్‌ఫామ్ కంపెనీలో గత నెలలో విద్యుత్ షాక్‌తో మరణించిన పళ్లా అప్పన్న కుటుంబానికి రూ.28 లక్షల పరిహారం చెక్కును మృతుని భార్య రేవతికి ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అందజేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మృతుడు అప్పన్న భార్య రేవతికి ప్రభుత్వం నుండి రావలసిన ఇఎస్ఐ, పిఎఫ్,ఇతర అలవెన్స్‌లు అందేలా కృషి చేస్తామన్నారు. రేవతికి కంపెనీలో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి భరోసాగా ఉంటామని, సిఎం సహాయనిధి నుంచి సాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో , ఎంపిటిసి ఎల్లపు జగ్గారావు, సర్పంచ్ మొల్లి శ్రీను, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, గూనూరు మల్లునాయుడు, మాజీ సర్పంచ్ తమరాన దాసు, మాజీ ఎంపిటిసి దొండా శ్రీను, వడ్డాది టౌన్ అధ్యక్షుడు దొండా నరేష్, కార్మిక శాఖ సహాయ కార్యదర్శి పి సూర్యనారాయణ పాల్గొన్నారు

మూసేసిన కల్వర్టుతో ముంపు ముప్పు

- పంటలకు తీవ్ర నష్టం
- ఆందోళన చెందుతున్న రైతన్నలు

నీటి ముంపులో ఉన్న కూరగాయలను చూపుతున్న రాజబాబు దంపతులు

ప్రజాశక్తి- దేవరాపల్లి : రైవాడ జలాశయం నుంచి విశాఖ నగరానికి మంచినీటి సరఫరా చేసే ప్రధాన కాలువలో పాడైన పైపు కల్వర్టు, మదుమును పునర్నిర్మించకుండా పూర్తిగా గ్రావెల్‌తో కప్పేయడంతో వరదనీటి ముంపు ప్రభావం వచ్చి పడిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వేసవిలో కురిసిన చిన్నపాటి వర్షాలకే పంటపొలాల్లో భారీగా నీరు చేరి, వరి, కూరగాయలు, నువ్వులు ఇతర పంటలు మునిగిపోయాయని రైతులు వాపోతున్నారు.

రైవాడ జలాశయం నుంచి విశాఖ నగరానికి నీటి సరఫరా ప్రధాన కాలువ 0.350 కిలోమీటర్ల వద్ద వద్ద పాడైన పైపు కల్వర్టును అధికారులు పూర్తిగా పూడ్చేశారు. వరదల సమయంలో పొలాల్లో చేరిన అదనపు నీటిని మదుము ద్వారా కాలువ అవతలి గట్టుకు వెళ్లేది. అయితే ఇటీవల కాలువ ఎడమ గట్టు వరద ఒత్తిడితో కోతకు గురికాగా, జీవీఎంసీ అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. ఆ సమయంలో కల్వర్టులోని పైపులు దెబ్బతిన్నాయి. దీంతో వాటిని మార్చి, మదుమును పటిష్టం చేయాల్సిన జివిఎంసి అధికారులు అడ్డగోలుగా గ్రావెల్‌తో పూర్తిగా మూసివేశారు. దీంతో వర్షాలు కురిస్తే, పొలాల్లోకి చేరిన వరద నీరు బయటకు వెళ్లే మార్గం లేక పొలాలు నిండిపోతున్నాయి. అధికారుల నిర్లక్ష్యపు పనుల వల్ల ఇపుడు కురిసిన చిన్నపాటి వర్షానికే ఐదు ఎకరాల్లో మోకాలి లోతుకు మించిన నీరు చేరి, నువ్వులు, బర్బటి, ఆనబ, వరి పంటలు పూర్తిగా నాశనమయ్యాయని రైతులు నెమలి కంటి మహేష్, కొరుపోలు రాజబాబు, ఎర్రినాయుడు, ఎలిసెట్టి అప్పారావు, ఆదిబాబు, కోరుపోలు చిన్నబాబు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వపరంగా తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవడంతోపాటు, వెంటనే మూసేసిన మదుమును తెరిచి, మునుపటిలా పైపులతో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. లేకుంటే వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ఇక్కడ ఎటువంటి పంట వేసినా ముంపుబారిన పడడం ఖాయమని వాపోతున్నారు. కాగా జివిఎంసి అధికారుల నిర్వాకంతో మూడెకరాల్లోని పంట నష్టం జరిగిందని, చేతికి అందొచ్చే దశలో బరబాటి, ఆనప, ఇతర కూరగాయలతో నువ్వుల పంట ముంపుబారిన పడి పాడయ్యాయని రైతు దంపతులు కొరుప్రోలు రాజబాబు, అతని భార్య ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రూ.మూడు లక్షల నష్టం వాటిల్లిందని వాపోతున్నారు. కోసి పొలంలోనే కుప్పలు వేసి నువ్వు పంట ఎందుకు పనికిరాకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ

శిక్షణలో మాట్లాడుతున్న ఎంఇఒ

ప్రజాశక్తి- కె.కోటపాడు: పాఠశాల విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని ఎంఇఒలు కె. సత్యనారాయణ, డివిడి ప్రసాద్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు ఒకరోజు శిక్షణలో మాట్లాడుతూ, పాఠశాలలు పున: ప్రారంభం కానున్నందున మధ్యాహ్న భోజనం ఏర్పాట్లపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆరుబయట కాకుండా పరిశుభ్ర వాతావరణంలో వంటలుచేసి విద్యార్థులకు వేడి పదార్థాలనే వడ్డించాలన్నారు.రుచి, నాణ్యతలో రాజీ పడకుండా చూడాలన్నారు. అనంతరం భోజన నిర్వాహకులందరికీ వంటల పోటీలు నిర్వహించారు. ఆర్లే, రొంగలనాయుడుపాలెం, కింతాడ పాఠశాలల భోజన నిర్వాహకులు వరుసగా ప్రథమ ద్వితీయ తతీయ బహుమతులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో సిఆర్ఎం టిబి నాయుడు, ఎస్.సింహాచలం, వి.దేవి, లక్ష్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

సబ్బవరం : మండలంలోని మిడ్డ్‌మీల్ వర్కర్లు, హెల్పర్లకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఇఒలు ఎస్.లక్ష్మణరావు, ఎంజె.రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణనిచ్చారు. ఈసందర్భంగా స్థానిక ఫైర్ ఆఫీసర్ జివి.సత్యరాజ్ మాట్లాడుతూ వంటలు చేసేటపుడు గ్యాస్, విద్యుత్ వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.. అగ్ని ప్రమాదాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. వంటల పోటీలు నిర్వహించి, నిర్వాహకులకు బహుమతులు అందజేశారు. మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది మహేష్, రమణ, భూలక్ష్మి, అగ్నిమాపక సిబ్బంది ఎల్లాజీ, ద్వారకాద్రి, బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి సాయం

సాయం అందజేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి- సబ్బవరం : సబ్బవరం మేజర్ పంచాయతీ పెదనాయుడుపాలెం గ్రామంలో ఈనెల 4న మృతి చెందిన టిడిపి కార్యకర్త రెడ్డి సన్యాసిరావు కుటుంబానికి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు, ఎపి ఆయిల్ ఫీడ్ చైర్మన్ గండి బాబ్జి సొంత నిధులతో రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గండి ముత్యాలనాయుడు, కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి గండి దేముడు, రెడ్డి దేముడు బాబు, పోతల అప్పలనాయుడు, గండి సత్యం ,పోతల కనకరాజు, గండి దేముడు, బర్ల రమణ,లెక్కల అప్పలనాయుడు, పోతల (ఎల్ఐసి) రమణ, రెడ్డి రాజు, ఎస్.పరదేశి పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోరి తాళ్లపాలెం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. ఉపాధ్యాయులు రమేష్, నరసింహమూర్తి, సేవకులు సాయిరాం మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ప్రతిరోజూ సందర్శించడం ఒక మంచి అలవాటని, వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ఇది అలవాటైందన్నారు. గ్రంథాలయ అధికారి జగన్ ఆధ్వర్యంలో వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సబ్బవరం : విద్యార్థి దశ నుంచి గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానం సముపార్జించుకోవాలని స్థానిక ఎంపిడిఒ పి. పద్మజ సూచించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు ముగింపులో పాల్గొని, ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను ఎంఇఒ రవీంద్రబాబు, మేజర్ పంచాయతీ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావులతో కలిసి అందజేశారు. విద్యార్థులకు గ్రంథాలయాల ఉపయోగాలు, పుస్తక పఠనం ప్రయోజనాలు వివరించారు. లైబ్రేరియన్ వి.శిరీష పాల్గొన్నారు.

పాయకరావుపేట: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగిసింది. బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు (శ్రీను), గురువులు అచ్యుతరావు, శ్రీనివాసరాజు, సీతారామమూర్తిలను ఘనంగా సత్కరించారు.

సబ్బవరంలో అందుకున్న సర్టిఫికెట్లతో విద్యార్థులు

నర్సీపట్నం టౌన్:స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి దమయంతి ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగిసింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి సీహెచ్. తలుపులు, ఎంఈఓ 2 నాగేంద్ర, ఉపాధ్యాయులు బీఎస్ ప్రసాద్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రభాకర్ పాల్గొన్నారు.

గొలుగొండ:స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎన్.రాజుబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయం సిబ్బంది నాయుడు, మల్లంపేట ఉపాధ్యాయులు అప్పారావు పాల్గొన్నారు.

నక్కపల్లి :మండలంలో చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జనార్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ విజేతలకు బహుమతులు అందజేశారు. బండారు చారిటబుల్ ట్రస్ట్ అధినేత బండారు గోవిందరావు విజేతలకు బహుమతులు సమకూర్చారని, గట్టెం నాని విద్యార్థులకు బిస్కెట్లు, వాటర్ ప్యాకెట్లు సమకూర్చినట్లు తెలిపారు.

ములగాడ : మల్కాపురం శాఖా గ్రంథాలయంలో 40 రోజులుగా నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసింది. ముగింపు సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రధాన కార్యదర్శి బి.కుమార్‌రాజు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్, సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్ల, సిస్టర్ కేసలీన్, మజ్జి సోమేష్ పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి బివిఎస్.అప్పారావు అధ్యక్షతన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. చందక సూరిబాబు, కొట్యాడ రెడ్డిబాబు, కొట్యాడ సత్యమూర్తి పాల్గొని గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు.

పెందుర్తి : పెందుర్తి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి బి.సూర్యకళ ఆధ్వర్యాన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. నెల రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వేగి పరమేశ్వరరావు, శరగడం నరసింహమూర్తి, దాడి రమణశెట్టి పాల్గొన్నారు.

మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడొద్దు

ప్రజాశక్తి -నక్కపల్లి:వ్యవసాయ సాగులో మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడొద్దని వ్యవసాయ శాస్త్రజ్ఞులు, అధికారులు రైతులకు సూచించారు. మండలంలో దొంకాడ, గొడిచర్ల, చీడిక గ్రామాల్లో శుక్రవారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిసిటి-కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహకారంతో రైతులతో సమావేశం నిర్వహించారు.వాణిజ్య పంటల పరిశోధన సంస్థ(రాజమండ్రి) సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె. ప్రభాకర్‌రావు మాట్లాడుతూ, రసాయన ఎరువులు మోతాదుకు మించి వాడడం ద్వారా భూమి భౌతిక, రసాయన, జీవ లక్షణాలు నాశనమవుతున్నాయని, నిర్దేశించిన మోతాదు మించకుండా జాగ్రత్త పడాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించి అందుకు అనుగుణంగా నిర్దేశించిన మోతాదులో మాత్రమే రసాయనాలు వినియోగించాలని సూచించారు. కూరగాయ పంటలలో విత్తనాల ఎంపిక, మార్కెట్ కు అనుగుణంగా సాగు చేసే విధానాలను వివరించారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.శివ మాట్లాడుతూ మామిడి, బొప్పాయి, కూరగాయ పంటలలో సమగ్ర యాజమాన్య చర్యలను పాటించాలన్నారు. బిసిటి కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, తెగులు రాకుండా నివారించే పద్ధతులను వివరించారు. నవధాన్య పచ్చిరొట్ట ఎరువుల ప్రయోజనాలను తెలియజేశారు. వరిలో చౌడును తట్టుకునే రకాలను, చీడపీడలు ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

ర్యాలీ చేపడుతున్న సిఐటియు నేతలు

దేశ సమైక్యతను కాపాడాలి

ప్రజాశక్తి-రోలుగుంట:పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో దేశ సమైక్యత వర్ధిల్లాలి, ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలంటూ రోలుగుంటలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా భారతదేశ సమైక్యత వర్ధిల్లాలని, మతతత్వం నశించాలని, మతసామరస్యాన్ని కాపాడాలని, భారత లౌకిక రాజ్యాంగాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వరలక్ష్మి మాట్లాడుతూ, పెహల్గాం దాడి అనంతరం మన దేశ సైనికులు ఎంతో ధైర్య సాహసాలతో, పాక్ ఆక్రమిత ప్రాంతంలో ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టి మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి సాటి చెప్పారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు, లౌకికవాదులు అండగా నిలిచారని కొనియాడారు. ఈ సమయంలో మత గొడవలు పెంచడం తగదని, మతసామరస్యాన్ని కాపాడాలన్నారు. దేశ సమైక్యతను, సార్వ భౌమాధికారాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు చిరంజీవి, ఎండిఎం యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.ప్రసన్న, అమ్మాజీ పాల్గొన్నారు.

మొక్కలు తొలగిస్తున్న నాయకులు

కాలువలో మొక్కల తొలగింపు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:మండలంలో చెట్టుపల్లి గ్రామంలో రావణపల్లి రిజర్వాయరుకు సంబంధించి మూలప్ప చెరువుకు వచ్చే పంటకాలువ మొక్కల తొలగింపు పనులు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం ఈ జంగిల్ పనులు చైర్మన్ రుత్తల రాజేశ్వరరావు వైస్ చైర్మన్ నాగులపల్లి గోవింద ఆధ్వర్యంలో టీడీపీ మండలపార్టీ ప్రెసిడెంట్ లాలం శ్రీరంగ స్వామిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అప్పికొండ రాజారావు, కౌన్సిలర్ మురళి, చెట్టుపల్లి గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షుడు కలిమి సత్తిబాబు, టీడీపీ నాయకులు గజాల సూరిబాబు, నాయకులు మట్టా సతీష్, మాజీ వైస్ ప్రెసిడెంట్ తోకల సత్తిబాబు, వీఆర్వో జిలానీ పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయాలి

జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్.రాజు

ప్రజాశక్తి- రావికమతం:మండలంలో విచ్చల విడిగా కొనసాగుతున్న అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయాలని జనసేన చోడవరం నియోజకవర్గ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు కోరారు. స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ, ఈ విషయమై పలుమార్లు ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ చర్యలు లేకపోవడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు .తాను కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, ఒక నియోజకవర్గ స్థాయి ఇన్చార్జిగా పనిచేస్తున్న నాయకుడిని చెప్పినా లెక్క లేకపోవడంలో అధికారుల ఉద్దేశ్యమేమిటో బయట పెట్టాలన్నారు.అధికారుల తీరు, ఇక్కడ జరుగుతున్న పరిస్థితులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మండలంలో కవగుంట, కొట్నాబిల్లీ వీరభద్ర, క్వారీలతో పాటు గుడ్డిప, తోటకూర పాలెం, గొంప, కొమిర, అర్జాపురం ,బుడ్డి బంద, గుమ్మళ్ళ పాడు, చీమల పాడు, అజయ్ పురంలో అనేక క్వారీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు సాగిస్తున్నాయన్నారు. పగలు రాత్రి, అన్న తేడా లేకుండా, విపరీతంగా బ్లాస్టింగ్లు పేల్చడంతో క్వారీలకు సమీపంలో ఉన్న కవగుంట, కోట్నాబిల్లి తదితర గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతు న్నారన్నారు. వీటితో గృహాలు బీటలు బారుతున్నాయన్నారు. పంట పొలాల్లోకి క్వారీ ధూళి పడడంతో పొలాలు పూర్తిగా చౌడు భూములుగా తయారయ్యి పంటలు పండని పరిస్థితి నెలకొందన్నారు. వీటిని పట్టించుకునే నాధులు కరువయ్యారన్నారు . అధికారులు తక్షణమే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

మాడుగులలో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి- మాడుగుల: నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్థానిక శాసనసభ్యులు బండారి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. గురువారం మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో 20 ప్రముఖ కంపెనీలతో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళాను బండారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ నాలుగేళ్లలో నిరుద్యోగ యువతీ యువకులు ఎవరూ లేకుండా చూడడమే చంద్రబాబు ముఖ్య లక్ష్యమన్నారు. ఇంకా జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇప్పటికైనా నిరుద్యోగ యువతీ యువకులు హాజరై ఉద్యోగ అవకాశాలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.అంతకముందు డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో స్థానిక నాయకులతో కలిపి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారామ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, తహసీల్దార్ కే రమాదేవి, క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వెంకన్న కల్యాణం

ప్రజాశక్తి- మాడుగుల: మండలంలోని కేజేపురం కూడలిలో కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ 15 వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని స్వామివారిని దర్శించుకొని, పూజలో పాల్గొన్నారు. భక్తులు స్వామివారికి పిండి వంటకాలు సారె సమర్పించారు. మధ్యాహ్నం భారీగా అన్నసమారాధన ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. రాత్రికి పుష్పాంజలి,ఉయ్యాల వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ఛైర్మన్ రాపేటి రామకొండలరావు, ఉత్సవ కన్వీనర్ కాళ్ళ అప్పలనాయుడు, గ్రామపెద్దలు భక్తులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :నిబంధనలు ఉల్లంఘించి వేసవి సెలవలలో తరగతులు నిర్వహిస్తున్న ప్రయివేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మండల కేంద్రంలోని ప్రయివేటు పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గౌతం, జిల్లా కమిటీ సభ్యులు విజయలు మాట్లాడుతూ, నర్సీపట్నంలో ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు ఉల్లంఘించి పదోవ తరగతి విద్యార్థులకు క్లాసులు నిర్వహించటమే కాకుండా వారికి పరీక్షలు పెడుతున్నారన్నారు. విద్యాశాఖ పర్యవేక్షణలు లేక పోవడంతో ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారంగ వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.

మజ్జిగ తాగుతున్న పాదచారులు

ఎవికె వద్ద మజ్జిగ పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అల్లూరి విజ్ఞాన కేంద్రం (ఎవికె) వద్ద మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించినట్టు అల్లూరి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల కమిటీ ఇన్‌చార్జి జి.ఎస్.రాజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం వరకూ ప్రతీ రోజూ నిర్వహిస్తామని తెలిపారు. విజ్ఞాన కేంద్రం ఇప్పటికే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా కంప్యూటర్ శిక్షణ, ప్రతీరోజూ ఉచిత వైద్యపరీక్షలు, నిర్వహిస్తున్నామని, మరికొద్ది రోజుల్లో టైలరింగ్ శిక్షణ కేంద్రం కూడా ప్రారంభిస్తున్నామని తెలిపారు. మజ్జిగ కేంద్రాన్ని లలితా కాలనీ సెక్రటరీ శారదాదేవి ప్రారంభించగా, మాజీ ఎన్ఎల్‌సి అధికారి గుప్తా, మహిళా కార్యకర్త సరోజిని సహకరించారు. కమిటీ సభ్యులు బుజ్జి, సత్యనారాయణ, ఎం.ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ల తర్వాత కుటుంబీకుల చెంతకు..

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మూడేళ్లగా మానసిక రోగంతో కుటుంబ సభ్యులకు దూరమైన వ్యక్తి ఎయుటిడి కృషి ఫలితంగా, శుక్రవారం కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు. ఎయుటిడి కార్యదర్శి ప్రగడ వాసు అందజేసిన సమాచారం ప్రకారం బీహార్‌లోని దర్భంగ జిల్లా సిసవునా గ్రామానికి చెందిన రాంబిహారి (35) అనే వ్యక్తి మూడు సంవత్సరాల క్రితం ఎవరికీ చెప్పకుండా ఇల్లు వదిలిపెట్టి లూధియానా వెళ్లిపోయాడు. అక్కడ బిచ్చగాడుతో సహవాసం చేయడంతో నల్లమందుకి అలవాటు పడి మానసిక ఆరోగ్యం దెబ్బతింది. 2024 నవంబర్‌లో రైల్వేస్టేషన్‌లో ఎయుటిడి సిబ్బంది చేసిన రెస్క్యూ ఆపరేషన్లో పట్టుబడ్డాడు. జివియంసి షెల్టరుకు తరలించి, శ్రద్ధ వారు ఇచ్చిన మందులు వాడడంతో సాధారణ స్థితికి వచ్చాడు. దీంతో ఆయన స్వగ్రామంలో తల్లి కౌశల్య ముఖియా, సోదరుడు రాజ్‌కుమార్ ముఖియాకు క్షేమంగా అప్పగించినట్టు తెలిపారు.

కాంట్రాక్ట్ కార్మికులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : హెచ్ఎస్ఎల్ తన కాంట్రాక్ట్ కార్మికుల కోసం 2025 మే 28, 29, జూన్ 5,6 తేదీల్లో నైపుణ్య అప్‌గ్రేడేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో 450 మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులకు షిప్‌బిల్డింగ్ టెక్నాలజీ యొక్క కీలక సాంకేతిక రంగాలలో శిక్షణ అందించారు. భారత ప్రభుత్వ స్కిల్ ఇండియా మిషన్‌తో కలిసి, హెచ్ఎస్ఎల్ ఏడాది పొడవునా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలోని బుచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎంకే.పట్నం గ్రామంలో వైద్యాధికారి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఐదుగురు జ్వరగ్రస్తులకు రక్తపరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ, ఇంటి చుట్టూ మురుగు నీరు నిల్వలు ఉండరాదని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ సూరరాజు, పిహెచ్ఎన్ సత్యనారాయణమ్మ, హెచ్ఎవి సన్యాసమ్మ, ఏఎన్ఎం యశోద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య శిబిరం నిర్వహిస్తున్న సిబ్బంది

కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కృష్ణదేవిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ కే.శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది పదో తరగతి పాసైన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. కళాశాలలో తెలుగు, ఇంగ్లీష మీడియంలో అడ్మిషన్లకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు ముందుగా అడ్మిషన్లు పొందాలని చెప్పారు. కళాశాలలో పూర్తి స్థాయిలో అధ్యాపకులు, ఫర్నీచర్ తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

కాలువ మరమ్మతుకు రూ.30 లక్షలు మంజూరు

ప్రజాశక్తి -కోటవురట్ల: నీలిగుంట సమీపంలో 15వ కిలోమీటర్ల వద్ద దెబ్బతిన్న తాండవ కాలువ మరమ్మత్తు పనులకు 30 లక్షలు మంజూరు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలసుబ్రమణ్యం తెలి పారు. బికెపల్లి 14వ సంఘం కాలువ చైర్మన్ వేచలపు భాస్కరరావుతో కలిసి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్యాం కుమార్, నీలుగుంట మాజీ సర్పంచ్ సత్తిబాబు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఇఇ, చైర్మన్

భీమిలి.. విద్యాలయాలకు లోగిలి

ఎడ్యుకేషన్ హబ్‌గా ఎదుగుతున్న ఆనందపురం

గంభీరంలోని ఐఐఎం క్యాంపస్

ప్రజాశక్తి - ఆనందపురం, భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం ప్రఖ్యాత విద్యాలయాలకు నిలయంగా మారింది. ముఖ్యంగా ఆనందపురం మండలం ఎడ్యుకేషన్ హబ్‌గా ఎదుగుతోంది. నియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నాయి. భీమిలిలో జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్), ఎపి బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల, మహిళా పాలిటెక్నిక్ కళాశాల, తగరపువలసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయి. ఆనందపురం మండలం గంభీరంలో కేంద్ర ప్రభుత్వంచే నిర్వహిస్తున్న ఐఐఎం సంస్థ, మధురవాడ కేంద్రంగా పలు ప్రభుత్వ రంగ విద్యా సంస్థలు నెలకొని ఉన్నాయి. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ (6 నుంచి ఇంటర్ వరకు), మారికవలస ఎపి గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలురు), కొమ్మాదిలో ఎపి గిరిజన గురుకుల బాలికల కళాశాల (ఇంటర్) ఉన్నాయి. చంద్రంపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల రాష్ట్రంలోనే అతి పెద్ద విద్యా సంస్థగా ఉంది. మరోపక్క ఎల్‌కెజి మొదలు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ, ఇంజినీరింగ్, ఫార్మసీ, వైద్య కళాశాలలు నియోజకవర్గంలో రోజు రోజుకూ విస్తరిస్తూనే ఉన్నాయి ఆనందపురం మండలం విషయానికొస్తే.. గంభీరం ప్రాంతంలో ఉన్న ఐఐఎం, శశి, నారాయణ, ఎస్ఆర్ కాలేజ్‌లు తక్కువ కాలంలోనే పేరుపొందాయి. గిడిజాలలో సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాల, శ్రీ నారాయణ డిఫెన్స్ అకాడమీ, శొంఠ్యాంలో ఎన్ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాల, తర్లువాడలో ఎలమర్తి ఎడ్యుకేషన్ సొసైటీ, గుడిలోవలో ఏక్యూజే కళాశాల, వెల్లంకిలో రవీంద్ర భారతి పాఠశాల, పెద్దిపాలెంలో నారాయణ, శ్రీ చైతన్య, శ్రీ భవిష్య వంటి సంస్థలు విద్యను అందిస్తున్నాయి. బిపి కళ్లాలు ప్రాంతంలోని వివేకానంద జూనియర్ కళాశాల, గాయత్రి డిగ్రీ కళాశాల, మండలంలో విస్తరించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్, కెకెఆర్ గౌతమ్, శ్రీ విశ్వ, ఈశ్వర్ట్సన్ విశాఖ, వాగ్దేవి విద్యా మందిర్, శ్రీ భారతి, న్యూలైఫ్, అసెంట్, శ్రీ వెంకట్ విద్యా పీఠ్, శ్రీ వివేకానంద పాఠశాల వంటి ప్రైవేట్ పాఠశాలలు విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్నాయి. మండలంలోని 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు.

భీమిలిలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)